ఆయన సమస్త విశ్వానికి సృష్టికర్త మరియు ప్రజల యొక్క రక్షకుడని దేవుని వాక్యం తెలియజేస్తుంది. ఆయన తన రక్తాన్ని, శరీరాన్ని బలిగా అర్పించాడు. మనం పాపంలో చనిపోకుండా మనల్ని రక్షించడానికే ఆయన మరణాన్ని చవిచూశాడు. మనకు నిత్య జీవాన్ని ఇవ్వడానికే ఆయన జీవంగల రక్షకునిగా మరణం నుండి లేచాడు.

నిరీక్షణ కలిగి ఎలా మరణించాలో ఆయన మనకు బోధించాడు. అవును, నీకు అవసరమైన వ్యక్తి ఆయనే. ఆయన మరెవరో కాదు యేసు క్రీస్తే! మరణ భయంతో బానిసత్వంలో చిక్కుక్కొన్న జీవితాలను విడిపించడానికి యేసు మరణ భయాన్ని తన మరణం చేత నాశనం చేశాడని దేవుని వాక్యం ప్రకటిస్తుంది (హెబ్రీ. 2:15). యేసు క్రీస్తు ద్వారా మరణం జయించబడింది (1 కొరింథీ. 15:54).

ప్రియమైన స్నేహితుడా, నీవు దీన్ని సత్యమని నమ్మవచ్చు లేక ఒక కల్పనా కథగా తిరస్కరించవచ్చును. ఇది నీ నిర్ణయం. నీ పాపములు ఒప్పుకొని, పశ్చాత్తాపముతో యేసుక్రీస్తు చేసిన బలియాగమును నమ్మితే నీకు క్షమాపణ మరియు నిత్యజీవము లభిస్తుంది. యేసు క్రీస్తు ఒక శక్తివంతమైన సత్యాన్ని ప్రకటించి ఆ నిర్ణయాన్ని మనకు వదిలేశాడు. “పునరుత్థానమును జీవమును నేనే; నా యందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రదుకును...ఈ మాట నీవు నమ్ముచున్నావా?” (యోహాను 11:25)

**SPACE FOR CONTACT :**

గాలి విసరకుండ చేయుటకు గాలిమీద ఎవరికి అధికారములేదు. మరణదినము ఎవరికిని వశముకాదు. (ప్రసంగి 8:8)

# మరణ భయాన్ని జయించడం!



ఒక రోజున ఒక స్త్రీ ఘోరమైన రోడ్డు ప్రమాదానికి గురైనది. ఆస్పత్రిలో ఆమె చావుబ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నప్పుడు తన తల్లితో ఇలా చెప్పింది: "అమ్మా, నీవు నాకు ఎలా బట్టలు కుట్టాలో, ఎలా వండాలో, ఎలా ఇంటిని చూసుకోవాలో నేర్పించావు. జీవితం గురించి ప్రతి ఒక్కటి నీవు నాకు నేర్పావు కాని ఎలా మరణించాలో నీవు నాకు నేర్పలేదు."

నిజమే, చాలా మందికి జీవించడం గురించి మాత్రమే తెలుసు కాని ధైర్యంగా చావును ఎలా ఎదుర్కోవాలో తెలియదు.

ఎలా మరణించాలో నీవు నేర్చుకొన్నావా? మరణమును ఎదుర్కోవడానికి నీవు సిద్ధంగా ఉన్నావా? ఒక్క క్షణంలోనే నీవు మరణించబోతున్నావని తెలిస్తే నీవెలా స్పందిస్తావు? మరణం తరువాత ఏమి సంభవిస్తుందో నీకు తెలుసా?

ఇలాంటి విషయాలను గురించి ఆలోచించడం నీకంత ఆసక్తిగా ఉండకపోవచ్చు. మరియు ఇలాంటి కలవరపరచే ప్రశ్నల నుండి నీవు తప్పించుకోవాలనుకొంటున్నావేమో!

వేగంగా అభివృద్ధి చెందుతున్నటువంటి లోకములో, ప్రజలు తమ కార్యక్రమాలలో ఎంతగా లీనమై పోయారంటే వారికి "మరణము" అనే వాస్తవం గురించి ఆలోచించాలని లేదు. "మరణము అందరికిని వచ్చును గనుక బ్రదుకువారు దానిని మనస్సున పెట్టుదురు", అని వ్రాయబడినది (ప్రసంగి 7:2).

అయితే మనం జీవిస్తున్న లోక విధానము ఇలా వున్నది – "సూర్యుని క్రింద తినడం కంటే, త్రాగడం కంటే, సుఖించడం కంటే మించినది లేదు; ఇహలోక సుఖాలన్నీ ఆనందించు; నీ హృదయం చెప్పేవన్నీ చేయి; ఎందుకనగా ఇహలోక జీవితమే సమస్తము కదా!" కాని, మరణసమయం వచ్చినప్పుడు వారు నిరీక్షణలేని చావును ఎదుర్కొంటారు.

నిజమే, మనం జీవితాన్ని ఆనందించాలి. భూమి మీద అభివృద్ధి చెందాలి. కాని, అది మనలను సిద్ధపాటు లేకుండా మరణాన్ని ఎదుర్కోలేనివారిగా చేయకూడదు. ఈ లోకములో ఎలా జీవించాలో, ఎలా మరణించాలో తెలుసుకోవాల్సిన అవసరం మనకుంది. "ఒకడు లోకమంతయు సంపాదించుకొని ఆత్మను కోల్పోతే ఏమి ప్రయోజనం?" అని ఒక గొప్ప వ్యక్తి (అతని గురించి మీరు చదువబోతున్నారు) చెప్పాడు.

ఈ విషయాన్ని జ్ఞాపకముంచుకొనుము – మరణమును ఎదుర్కొన్నప్పుడు మనం పేరును, డబ్బును, అధికారమును, సంపదను, సుఖాలను, హోదాను, ఉద్యోగాన్ని, అందాన్ని, బిరుదులను, ప్రియమైనవారిని, సమస్తాన్ని వదిలేయాల్సిందే. "ఏ ప్రకారముగా తల్లి గర్భము నుండి వచ్చెనో ఆ ప్రకారముగానే తాను వచ్చినట్లే దిగంబరిగానే మరల పోవును. తాను ప్రయాసపడి చేసికొనిన దానిలో ఏదైనను చేతపట్టుకొనిపోడు" అని వ్రాయబడింది (ప్రసంగి 5:15).

అయితే నిరీక్షణతో మరియు ధైర్యంతో మరణించడం ఎలాగో మీకు తెలుసా?

నిరీక్షణలేని మరణం నుండి నిన్ను రక్షించడానికి ఒక రక్షకుడు ఉన్నాడు. కొందరు ఆయన్ని "ఒక మతపరమైన వ్యక్తిగా" చూస్తారు. కొందరు అతన్ని "గొప్ప నీతి బోధకునిగా" పిలుస్తారు. కొందరు అతన్ని ప్రేమిస్తారు. కొందరు ఆయన్ని ద్వేషిస్తారు. ఆయన గురించి ఇలా వ్రాయబడింది: "ఆయన లోకములో ఉండెను, లోకమాయన మూలముగా కలిగెను గాని లోకమాయనను తెలిసికొనలేదు" (యోహాను 1:10).

విచారకరంగా లోకం ఆయనను ఇంకా గుర్తించడం లేదు. అనేకులు తమను రక్షించగలిగే వ్యక్తి గురించి తెలియక నశిస్తున్నారు.